

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

మంగళవారం 17, జూన్ 2025 పేజీలు - 8


# రైతుల భవిష్యత్తు దిశగా రైతునేస్తం

## - ఎమ్మెల్యే బాలునాయక్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా చింతపల్లి మండలం నెల్వలపల్లి గ్రామంలో రాష్ట్ర ముఖ్య మంత్రి ఎ.రేవంత్ రెడ్డి నేతృత్వంలో "రైతునేస్తం రైతులతో ముఖాముఖి" టెలి కాన్ఫరెన్స్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పాల్గొని రైతులతో నేరుగా సంభాషించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక ముఖ్యమైన పథకాలను వివరించారు. ముఖ్యంగా సాగునీటి వనరుల అభివృద్ధి, ఎరువుల, విత్తనాల సరఫరా, మార్కెట్ సదుపాయాలు, రుణ మాఫీపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. అనంతరం రైతుల నుంచి ప్రత్యక్షంగా సమస్యలను విని, వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బాలునాయక్ హామీ ఇచ్చారు. సీఎం గారి సంకల్పంతో రాష్ట్రంలో వ్యవసాయం లాభసాటిగా మారేందుకు చేపడుతున్న చర్యలను రైతులు ప్రశంసించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం, రైతుల మధ్య నేరుగా సమీక్షా వేదిక ఏర్పడడం పట్ల స్థానికులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారులు, ఆర్టీఓ రమణారెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బంగారం పేరుతో ప్రజలను మోసం చేస్తున్న అంతరాష్ట్ర నిందితులను వేరువేరు కేసులలో అరెస్ట్

**నల్గొండ జిల్లా బ్యూరో**



బంగారం పేరుతో మోసం చేస్తున్న నిందితుల నుండి నాలుగు లక్షల నగదు, మూడు సెల్ ఫోన్లు, అర గ్రాము బంగారం స్వాధీనం చేసుకున్నట్లు డి.ఎస్.పి కె శివరాం రెడ్డి తెలిపారు. సోమవారం వన్ టౌన్ పరిధిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో వివిధ పోలీస్ స్టేషన్లలో కేసులై, సెటిల్మెంట్ చేసుకుంటూ తిరిగి అదే నేర ప్రవృత్తి ప్రజలందరూ గుప్తనిధులు అంటూ పాత బంగారం తక్కువ ధరకే బంగారం మల్టీ లెవెల్ మార్కెటింగ్ ద్వారా బంగారం అంటూ పలు రకాలుగా బురిడీ కొట్టించే మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. తక్కువ ధరకే బంగారు బిస్కెట్ ఇస్తామని నకిలీ బంగారం అంటగట్టి మోసం చేసి ఐదు లక్షల నగదు కొట్టేసిన అంతరాష్ట్ర నిందితుడు అరెస్ట్ చేసి రిమాండ్ పంపినట్టు తెలిపారు. నల్లగొండ వన్ టౌన్ పట్టణ పరిధిలోని దేవరకొండ రోడ్ లో గల అనస్వి మెడికల్ షాప్ యజమాని అయిన వేముల రాజు షాపులో ఉండగా ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి మరొక మహిళతో కలిసి వచ్చి మందులు కావాలని అడుగుతూ "నా పేరు రవి, మాది ఒంగోలు జిల్లా, ఇక్కడ బిల్డర్‌గా పనిచేస్తున్నాను. నా దగ్గర కొంత పురాతన బంగారం ఉంది, దానిని నీకు తక్కువ ధరకి ఇస్తాను" అని చెబుతూ ఒక బంగారు బిళ్ళని తెచ్చి చూపించాడు. దానిలో ఒక ముక్క తీసి పరీక్షించుకోమనగా, జువెలర్స్ షాప్‌కు వెళ్లి చెక్ చేయించగా ఒరిజినల్ బంగారం అని తెలిసింది. "రెండు రోజులు సమయం ఇస్తాను, ఐదు లక్షలు సర్దితే 22 తులాల బంగారం బిస్కెట్ ఇస్తానని" చెప్పినాడు. దీనికి సరే అని ఐదు లక్షల రూపాయలు ఇచ్చి ఆ బిస్కెట్ తీసుకొని మళ్లీ జువెలరీ షాప్‌లో చెక్ చేయించుకున్నప్పుడు నకిలీ అని తెలిసింది. దీనితో మోసపోయానని గ్రహించి వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టడం జరిగింది. ఈ క్రమంలో నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశానుసారం, నల్గొండ డి.ఎస్.పి కె.శివ రాం రెడ్డి ఆధ్వర్యంలో సిసిఎస్ సిఐ జితేందర్ రెడ్డి, వన్‌టౌన్ ఇన్స్‌పెక్టర్ రాజశేఖర్ రెడ్డి ఎస్ఐతో కలిసి నమ్మదగిన సమాచారం మేరకు డీఈఓ ఆఫీస్ వద్ద నిందితుడిని పట్టుబడినప్పుడు విచారించగా, తన పేరు బత్తుల యేసు వృత్తి ఆటో డ్రైవర్, నివాసం వడ్డెర కాలనీ, పెద్ద కాకాని, గుంటూరు జిల్లాకు చెందిన వారని చెప్పారు. గతంలో కుషాయిగూడ, నల్గొండలో ఇలా నేరాలు చేయగా, కేసులై జైలుకు వెళ్లి రావడం జరిగింది. ఈ క్రమంలో తిరిగి ప్రవర్తన మార్చుకోకుండా, 2024 నవంబర్ నెలలో నల్గొండ పట్టణంలోని దేవరకొండ రోడ్ లో మెడికల్ షాప్ యజమానిని మోసం చేసి, తనతో పాటు తనకి తెలిసిన వ్యక్తి లక్ష్మి గుంటూరు (పరారీలో ఉన్నది)తో కలిసి ఐదు లక్షలు కొట్టేసి పారిపోయాడు. ఈరోజు పట్టుబడి చేయగా నిందితుడు చేసిన నేరం ఒప్పుకొనగా, అతని నుండి నాలుగు లక్షల నగదు, అర గ్రాము బంగారం, ఒక సెల్ఫోన్ స్వాధీనం చేసుకుని జైలుకు పంపనైందని తెలిపారు. నల్గొండ వన్ టౌన్ పరిధిలోని పాతబస్తీలో గల జువెలరీ షాప్ నిర్వహిస్తున్న చేపూరి గోపి కిషన్ ఫిర్యాదు మేరకు, ఒక వ్యక్తి ఫోన్ చేసి

మిగతా 2లో

# వచ్చిన దరఖాస్తుల పై జాప్యం చేయకుండా వెంటనే స్పందించి పరిశీలించాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతు రావు



**భువనగిరి జిల్లా బ్యూరో**

వివిధ ప్రాంతాల ప్రజల సమస్యల నుండి వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంతు రావు అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజా వాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 59 అర్జీలను, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావుతో కలసి జిల్లా కలెక్టర్ హనుమంతు రావు అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 37,జిల్లా పంచాయతీ శాఖ 8, ట్రాన్స్‌కో 3, జిల్లా పరిషత్ 2, జిల్లా సంక్షేమ శాఖ 2, ఆర్.టి.సి, మున్సిపాలిటీ, ఈ.డి. యం, సర్వే ల్యాండ్స్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఎస్సీ కార్పొరేషన్ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు, శానిటేషన్, సీజనల్ వ్యాధులు, మిషన్ భగీరథ, అంగన్వాడీ, భూ భారతి, విద్య సంస్థలు,సంబంధిత శాఖల అధికారులందరూ తమ శాఖల పనుల పై దృష్టి సారించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా, వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాలలో ఉన్న మంచి నీటి ట్యాంకర్లను ఎప్పటికపుడు శుభ్రపరచలన్నారు. అంగన్వాడీ కేంద్రాలు,పాఠశాల తరగతి గదులలో ప్రతి రోజు శానిటేషన్ కొనసాగించాలన్నారు. డ్రైనేజ్ పైపులు లీకేజీ కాకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. పాఠశాలలో త్రాగు నీరు,విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా చూడాలన్నారు. మండలాల్లో జరుగుతున్న రెవెన్యూ భూ భారతి సదస్సులు ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి,జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డేలో ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ

## - ప్రజలకు అందుబాటులో ఉంటూ

## బాధితుల సమస్యల తక్షణ పరిష్కారానికి కృషి

**నల్గొండ జిల్లా బ్యూరో**



ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 45 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని, పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు.

# కబ్జాకు గురైన చెరువును పునరుద్ధరించాలి



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మర్రిగూడ శివారులోని కబ్జాకు గురైన లింగపల్లి చెరువును పునరుద్ధించాలని కోరుతూ ఇరుపక్క రైతులు గుణగంటి శ్రీరాములు గౌడ్, గుణగంటి వెంకటయ్య గౌడ్ సోమవారం ఇరిగేషన్ శాఖ అధికారులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. పొనుగోటి ఆంజనేయులు, మహేష్ ట్రాక్టర్, జెసిబి తీసుకొచ్చి అక్కడ ఉన్న కట్ట మొత్తం లెవెల్ చేసి భూమిని ఆక్రమిం చుకున్నట్లు ఫిర్యాదు లెటర్‌లో పేర్కొన్నారు. దీనిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కట్టను పునరుద్ధరించాలని వారు ఇరిగేషన్ శాఖ అధికారులకు విన్నవించారు.

# తడి పొడి చెత్త పై ప్రజలకు అవగాహన

భువనగిరి జిల్లా బ్యూరో




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల కార్యక్రమంలో భాగంగా నేడు 15వ రోజు అయినందున భువనగిరి పురపాలక సంఘంలో శ్రీయుత మున్సిపల్ కమిషనర్ రామలింగం ఆదేశానుసారం పట్టణంలోని నీటి సరఫరాకు సంబంధించి అన్ని ఓవర్ హెడ్ టాంక్స్‌ను కడిగి శుభ్రం చేయడం జరిగింది. అంతేకాకుండా వార్డు వార్డులో అనగా వార్డు నం. 3, 5, 7, 12, 20, 24, 25, 27, 28, 30, 32లలో యందు తడి చెప్తా అనగానేమి పొడి చెత్త అనగానేమి వివరముగా ప్రతి గృహిణికి వివరించి, పారిశుధ్య వాహనానికి ఏ విధంగా అందించాలో వారికి వివరంగా వివరించడం జరిగింది. అదేవిధంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్నటువంటి మట్టి కుప్పలు, పిచ్చి చెట్లు, చెత్తాచెదారమును తొలగించడం జరిగింది. అంతేకాకుండా పట్టణంలోని పే అండ్ యూస్ పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణను కూడా పరిశీలించడం జరిగింది. ప్రతిరోజు క్రమం తప్పకుండా దోమల నివారణకై ఇట్టి వార్డులలో స్ప్రే చేయించడం నిల్వ ఉన్న నీటి గుంతలలో ఆయిల్ బాల్స్ వేయడం జరుగుతుంది. ఇటి కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్, హెల్త్ అసిస్టెంట్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్ఫటిక లింగానికి హారతిస్తున్న పూజారి

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతోపాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్రనామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహోమం నిర్వహించారు. పాతగుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి ఎనిమిది గంటల పదిహేను నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన.



# బంగారం పేరుతో ప్రజలను మోసం చేస్తున్న అంతరాష్ట్ర నిందితులను వేరువేరు కేసులలో అరెస్ట్

(మొదటిపేజీ తరువాయి)

తన వద్దకు వచ్చి "బంగారం బ్యాంకు తాకట్టులో ఉంది. మీరు డబ్బులు కట్టి విడిపిస్తే ఆ బంగారం తక్కువ ధరకు మీకు అమ్ముతాను" అని ప్రకాశం బజార్లోని యాక్సిస్ బ్యాంకులో 1,20,000 అకౌంట్లో డిపాజిట్ చేయడం జరిగింది. బంగారం గురించి అడిగితే, "ఎకౌంటు ఫ్రీజ్ అయిందని, తర్వాత డబ్బులు ఇస్తానని" మాయమాటలు చెప్పగా, మోసపోయానని దరఖాస్తు చేయగా, కేసు నమోదు చేసిదర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో అతనిని పట్టుబడి చేసి, అతని గురించి విచారించగా పల్లె మధుకర్ రెడ్డి, వృత్తి ప్రైవేట్ జాబ్, నివాసం పోచంపల్లి, మానకొండూరు మండలం, కళ్లెదా, కరీంనగర్ జిల్లా. మధుకర్ రెడ్డి గతంలో హైదరాబాదులోని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో స్టాక్ మార్కెట్‌కి సంబంధించి సేల్స్ మేనేజర్‌గా పనిచేసి, 2023లో జాబ్ మానేసి, జల్సాలకు అలవాటు పడి, స్టాక్ మార్కెట్లో డబ్బులు పెట్టి నష్టపోయి, ఎలాగైనా ఈజీగా డబ్బులు సంపాదించాలని బ్యాంకులో ఉన్న బంగారాన్ని డబ్బులు ఇస్తే విడిపించి తక్కువ ధరకు అమ్ముతానని మాయ మాటలు చెప్పి డబ్బులు ఎకౌంట్లో వేయించుకొని తప్పించుకొని జల్సా చేస్తుండే వారన్నారు. మాయమాటలు చెప్పి ఇలా మోసం చేయగా మోసపోయిన వ్యక్తులు అతనిపై ఘట్కేసర్, జూబ్లీహిల్స్ మిర్యాలగూడ, నిజామాబాద్, వన్ టౌన్‌లో కేసు పెట్టగా, సెటిల్మెంట్ చేసుకొని, అరెస్టు అయి బెయిల్ తీసుకున్నాడు. ఈ క్రమంలో ప్రవర్తన మార్చుకోకుండా, ఇటీవల తిరిగి విశాఖపట్నంలో సిద్ధిపేట, ఉప్పల్, నల్గొండ వన్ టౌన్‌లో మాయమాటలు చెప్పి లక్ష రూపాయల నుండి నాలుగు లక్షల రూపాయల వరకు మోసం చేసే వాడన్నారు. ఇతని వద్ద నుండి రెండు సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకుని, జుడీష్యల్ రిమాండ్‌కి తరలించినట్లు తెలిపారు. నల్గొండ జిల్లా ప్రజలకు పోలీసు వారి మనవి. ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ ద్వారా కానీ నేరుగా గాని సంప్రదించి, బంగారం తక్కువ ధరకు అమ్ముతానని మాయమాటలు చెబితే, ఎట్టి పరిస్థితులలో నమ్మి డబ్బులు ఇచ్చి మోసపోవద్దన్నారు. ఇలాంటి విషయాల పట్ల అప్రమత్తంగా ఉంటూ, 100కి గాని సంబంధిత పోలీస్ స్టేషన్ గాని సమాచారం అందించాలి. ప్రస్తుత పరిస్థితుల్లో బంగారం రేటు అధికంగా ఉన్నందున ప్రజలు, జ్యువెలరీ షాప్ యజమానులు జరిగే మోసాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఈ రెండు కేసులను డీఎస్పీ కె.శివరాం రెడ్డి పర్యవేక్షణలో, సిసిఎస్ సిఐ జితేందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ వన్ టౌన్ రాజశేఖర్ రెడ్డిల ఆధ్వర్యంలో, ఎస్ఐలు శివ, సైదులు, శంకర్, సిబ్బంది రబ్బాని, శ్రీకాంత్, షకీల్ తదితరులను ప్రతిభ కనబరిచినందుకు గాను జిల్లా ఎస్పీ అభినందించారు.

# బడి ఈడు పిల్లలంతా బడిలోనే ఉండాలి

## కె.భవ్య, జూనియర్ సివిల్ జడ్జి




కోదాడ, మేజర్‌న్యూస్ : బడి ఈడూ పిల్లలు పనిలో ఉండకూడదని బడిలో ఉండాలని జూనియర్ సివిల్ జడ్జి కె.భవ్య అన్నారు. సోమవారం కోదాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలకార్మిక నిర్మూలన అనే అంశంపై నిర్వహించిన న్యాయ అవగాహన సదస్సులో ఆమె మాట్లాతూ పిల్లల రక్షణకు ప్రభుత్వాలు అనేక చట్టాలు తెచ్చాయని అందులో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన చట్టం ఒకటన్నారు. పిల్లలను పనిలో పెట్టుకుంటే యాజమానులపై చట్టపరమైన చర్యలు ఉంటాయని, పిల్లలను పనిలో పెట్టుకున్నవారికి లేబర్ అధికారులు జరిమానాలు విధిస్తారన్నారు. పిల్లలు ఏదైనా ప్రమాదంలో వుండే 1098 హెల్ప్ లైన్ నెంబర్ కు కాల్ చేయాలన్నారు. పిల్లలు సెల్ ఫోన్స్‌కు దూరంగా ఉండాలి,వాటికి బానిసలు కావద్దాన్నారు. తరగతి గదిలో పాఠాలు వింటూ, మీ సీనియర్స్ ను,మంచి ఉన్నతస్థాయి ఉద్యోగులను చూసి,ఉపాద్యాయులు చెప్పే విషయాల ద్వారా ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకొని ముందుకు వెళ్లాలని ఆమె కోరారు. పొక్సో చట్టం, బాలకార్మిక నిర్మూలన చట్టం,బాల్య వివాహాల నియంత్రణ చట్టం,విద్యా హక్కు చట్టం,బాలల హక్కుల రక్షణ చట్టాలు అనేకం ఉన్నాయని,మీరు చట్టపరిధిలో చట్టాలకు లోబడి నడుచుకుంటే భవిష్యత్ బాగుంటుందన్నారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య అధ్యక్షతన జరిగిన ఈ లీగల్ అవేర్ నెస్ ప్రోగ్రాంలో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ సత్యనారాయణ, అడిషనల్ పి.పి.సిలివేరు వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ శేషారత్నం, హైస్కూలు ఇంచార్జీ హెడ్ మాస్టర్ డి.మార్కండేయులు, న్యాయవాదులు గట్ల నర్సింహారావు, హేమలత, మంద వెంకటేశ్వర్లు, సెగ్గెం వెంకటాచలం, దొడ్డ శ్రీధర్, మండల లీగల్ సర్వీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం

## ఎమ్మెల్యే మందుల సామేల్



తిరుమలగిరి మేజర్ న్యూస్ : కార్మికుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. సోమవారం తిరుమలగిరి మున్సిపాలిటీ కార్యాలయంలో మొక్కలను నాటారు. అనంతరం మున్సిపల్ కార్మికులకు బట్టల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుమలగిరి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని ఇచ్చిన హామీలు నెరవేరుస్తానని అన్నారు. మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మున్సిపల్ కార్మికులకు ఏ ఆపద వచ్చిన తనను సంప్రదించవచ్చని భరోసా ఇచ్చారు. పెండింగ్‌లో ఉన్న కార్మికుల జీతాలను వెంటనే విడుదల చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. తిరుమలగిరి మున్సిపాలిటీ అభివృద్ధి దిశగా తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యాదగిరి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్, మాజీ మున్సిపల్ చైర్మెన్ శాగంటి అనసూయ, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, కందుకూరి అంబేద్కర్, లక్ష్మయ్య, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# రైతు నేస్తం కార్యక్రమం ప్రారంభోత్సవం

## ప్రత్యక్ష ప్రసారాల ద్వారా వీక్షించిన రైతులు



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : రైతు నేస్తం కార్యక్రమం 1031 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానము ప్రారంభోత్సవం కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట జిల్లా పెన్పహాడ్ మండల కేంద్రంతో పాటు చీదేళ్ల ,అనాజిపురం, రైతు వేదికలలో రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా 1031 రైతు వేదికలలో దృశ్య శ్రావణ పరికరాలను గౌరవనీయులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి చేతులమీదుగా ఓపెన్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కేంద్రంలో మండల స్పెషల్ ఆఫీసర్ ప్రసాద్ తాసిల్దార్ ధారావత్ లాలూనాయక్ పాల్గొన్నారు. నాజిపురం రైతు వేదికలో రైతులు ప్రత్యక్ష ప్రసారాలను వీక్షించడం జరిగింది. అలాగే సోమవారం నుండి తొమ్మిది రోజుల లోపు రైతులందరికీ రైతు భరోసా డబ్బులు పడతది అని ఉపముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్క తెలియ పరిచారు. ఈ కార్యక్రమంలో పెన్‌పహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు, మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు కే.మురళి, పి.ప్రణయ్, చైతన్య, శ్రావణి, రైతు సోదరులు సముద్రాల శ్రీనివాస్, షేక్ జాన్ మియా, మాధవరావు, జూకూరు గాంధీ, కోక హుస్సేన్, దొంగరి కనకయ్య, నల్లపు శ్రీరాములు, రవీందర్, రైతులు పాల్గొన్నారు.

**మిర్యాలగూడ టౌన్ :** మిర్యాలగూడ పట్టణం రైతు వేదిక భవన్లో రైతు నేస్తం



కార్యక్రమం 1031 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధాన కార్యక్రమం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి ఏఈఓ రమేష్, పాతూరి శరత్ ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**మర్రిగూడ :** వ్యవసాయ రంగంలో వినూత్న పద్ధతి ద్వారా పంటలు పండించి



వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు అందించే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతే రాజును చేసే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు నేస్తం అనే పథకం ద్వారా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మర్రిగూడ, యరగండ్లపల్లి, దామరభీమనపల్లి గ్రామాల్లో మండల రైతులకు అందుబాటులో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు సలహాలు సూచనలు అందజేశారు. అనుభవజ్ఞులైన వ్యవసాయ శాస్త్రవేత్తలు ఇక నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు నేరుగా సలహాలు సూచనలు ఇవ్వను న్నారు. మర్రిగూడ క్లస్టర్ అధికారిగా తహసిల్దార్ జక్కర్తి శ్రీనివాసులు ఇంచార్జ్ అధికారిగా వ్యవహరించారు. యరగండ్లపల్లి రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి సాహస్, భీమనపల్లి గ్రామ రైతు వేదికలో ఎంపీడీవో మునయ్య ఇన్చార్జిగా వ్యవహరించారు. అనుభవజ్ఞులైన వ్యవసాయ శాస్త్రవేత్తల సందేశాలు విని రైతులు మూడు క్లస్టర్ పరిధిలో భారీగా హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు శ్రీలత, సుజాత, నాగ స్వాతి, రాధిక, అరుణ తదితరులు ఉన్నారు.

**మునుగోడు :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి రైతులకు సలహాలు





సూచనలు కల్పించేందుకు రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ సదుపాయాన్ని సోమవారం రాష్ట్రవ్యాప్తంగా 1031 రైతు వేదికలలో దృశ్య శ్రవణ మాధ్యమం (వీడియో కాన్ఫరెన్స్) సదుపాయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మునుగోడు మండలం కొంపల్లిలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, పులిపల్పుల క్లస్టర్ రైతు వేదికలో చండూరు మార్కెట్ చైర్మన్ దోటి నారాయణ పాల్గొని సీఎం మరియు ఇతర మంత్రులు చెప్పిన సలహాలు సూచనలు వింటూ రైతు వేదిక నుండి ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు.అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యంగా రైతు సోదరులు మరియు మహిళా రైతులు తప్పనిసరగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర్, మండల ఏవో పద్మజ, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం.నరసింహ, కొంపెల్లి ఏఈఓ యాదగిరి, వహీద్, ఏటీఎం వెంకటేష్ రైతులు లాలయ, కోటేశ్వరరావు, ఆల్ల రాజు వీరమల్ల యాదయ్య వీర మల్ల వెంకట్ రాములు, ఎడ్ల రామలింగయ్య శ్యామల, సుజాత, లక్ష్మి వెంకటమ్మ, సురిగి చలపతి గురుజా రామచంద్ర, చాపల శ్రీనివాసులు, రాఘవేంద్ర కైలాస్, శంకర్, పాండు, శ్రీశైలం, మాజీ సర్పంచులు ఎంపీటీసీ, పిఏసిఎస్ డైరెక్టర్లు రైతులు పాల్గొన్నారు.

**గుర్రంపోడ్ :** గుర్రంపోడ్ మండలంలో ముఖ్యమంత్రి నేరుగా మాట్లాడే రైతు



వేదికల్లో రైతు నేస్తం కార్యక్రమానికి అధికారులు, గ్రామ పంచాయతీ వర్కర్లు మినహా రైతులు హాజరు కానటువంటి పరిస్థితి గుర్రంపోడ్ మండలంలో కనిపించింది. సోమవారం రైతు వేదికల ద్వారా సీఎం రైతులతో నేరుగా మాట్లాడే రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతు భరోసా,రైతు రుణమాఫీలో ప్రభుత్వం అట్టర్ ప్లాప్ కావడంతో ప్రభుత్వంపై రైతులు ఆగ్రహంతో ఉన్నట్టు తెలుస్తుంది. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 17నెలలు కావస్తున్న 3విడతలుగా రైతు భరోసా వేయాల్సి ఉన్న కేవలం 4ఎకరాల్లోపు ఒకే సారి రైతు భరోసా నిధులు వేయడంతో ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత స్పష్టంగా ఉన్నట్టు తెలుస్తుంది. రూ.2లక్షల రుణమాఫీ అందరికీ చేయకపోవడంతో ప్రభుత్వంపై రైతులు ఆగ్రహంగా ఉన్నారు. దాంతో ముఖ్యమంత్రి స్వయంగా పాల్గొనే రైతు నేస్తం కార్యక్రమానికి రైతుల్లో వ్యతిరేకంగా ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ శ్రీనివాసులు,గ్రామ వ్యవసాయ అధికారులు దివ్య,గౌతమి, పిఏసిఎస్ మాజీ చైర్మన్ ఆవుల వెంకన్న యాదవ్, గ్రామ పంచాయతీ వర్కర్లు పాల్గొన్నారు.

# చలో ఇందిరా పార్క్‌ను జయప్రదం చేయాలి

మోత్కూర్, మేజర్‌న్యూస్ : వృత్తిదారుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నేడు హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద తలపెట్టిన ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రజక వృత్తిదాల సంఘం జిల్లా సలహాదారులు బొడ్డుపల్లి మైసయ్య కోరారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం వృత్తిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌కు సంబంధించి పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని, ఎల్‌టి 2 కేటగిరి నుండి ఎల్‌టి 4 కేటగిరిగా మార్చాలని, వృత్తిదారులకు ప్రభుత్వమే ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ఈ ధర్నా కార్యక్రమంలో వృత్తిదారులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# ముందస్తుగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



కోదాడ, మేజర్‌న్యూస్ : నేడు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జన్మదిన సందర్భంగా ఒకరోజు ముందుగానే సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళలు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయించారు. దొరకుంట, చిమిర్యాల, కోదాడ లో ఎమ్మెల్యే పర్యటన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు ఏర్పాటు చేసిన కేకును ఎమ్మెల్యే కట్ చేశారు.

### 11ఏండ్ల పాలనలో

# ఎన్నో అద్భుతాలు సాధించిన ప్రధాని నరేంద్ర మోదీ

### బొడిగ అశోక్ గౌడ్



చండూర్, మేజర్‌న్యూస్ : ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ జీ 11ఏండ్లు పూర్తైన సందర్భంగా చండూరు మున్సిపల్ కేంద్రంలో పార్టీ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ అధ్యక్షతన సంకల్ప సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా పార్టీ కార్యదర్శి బొడిగ అశోక్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్ మాట్లాడుతూ నరేంద్ర మోదీ జీ పదకొండు సంవత్సరాలుగా దేశ పధాన సేవకునిగా ఎన్నో అసాధ్యాలను సుసాధ్యం చేశారని, దేశవ్యాప్తంగా 81 కోట్లకు పైగా లబ్ది దారులకు ఉచితరేషన్, 4కోట్లకు పైగా ఇండ్ల నిర్మాణం, 54,917 కిలోమీటర్ల జాతీయ రహదారుల నిర్మాణం, 3.96లక్షల కిలోమీటర్ల గ్రామీణ రోడ్ల నిర్మాణం, స్వచ్ఛ భారత్ మిషన్‌లో ఇంటింటికి మరుగుదొడ్ల నిర్మాణం, కొవిడ్ సమయంలో ఉచితంగా ప్రాణాలు కాపాడే వ్యాక్సిన్, దేశ రక్షణ కోసం అనేక నిధులు కేటాయించిన ఘనత నరేంద్ర మోదీ జీ దేనని ఆయన సేవలు కొనియాడారు. విద్య ఉపాధి కల్పనే కాకుండా వక్ఫ్ సవరణ బిల్లు, మహిళలకు 33శాతం రిజర్వేషన్లు, ఆర్టికల్ 370రద్దు, త్రిపుల్ తలాఖ్ రద్దు, అయోధ్య రామమందిర నిర్మాణం ఇలా ఎన్నో అద్భుతాలు, అసాధ్యాలను సుసాధ్యం చేశారని ఆయనను దేశవ్యాప్తంగా ప్రజలు యుగపురుషుగా కీర్తిస్తున్నారని అన్నారు. ఆపరేషన్ సింధూర్‌తో శత్రుమూకలను చిత్తుచేసి ప్రపంచ దేశాలలో మోదీ జీ చెరగని ముద్ర వేసుకున్నారని, మోదీ ఉంటే ఏదైనా సాధ్యమే అని దేశ ప్రజలు పూర్తి విశ్వాసంతో ఉన్నారని, రానున్న రోజుల్లో కేంద్రంతో పాటు రాష్ట్రంలో కూడా భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు నకిరెకంటి లింగస్వామి, భూతరాజు శ్రీహరి, జిల్లా పార్టీ నాయకులు సముద్రాల వెంకన్న, అన్నెపర్తి యాదగిరి, బోడ ఆంజనేయులు, రావిరాల శ్రీను, ఇరిగి ఆంజనేయులు, సామ వెంకట్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శులు భూతరాజు స్వామి, సోమ శంకర్, సీనియర్ నాయకులు తడకమళ్ళ శ్రీధర్, కారింగు విజయ్, కోమటి ఓంకారం, పులకరం నాగరాజు, మంచుకొండ సాగర్, రావిరాల ఓంకారం, రాంశెట్టి, బూత్ అధ్యక్షులు చిట్టిప్రోలు వెంకటేశం, కారింగు రాజు, యువమోర్చ నాయకులు భూతరాజు రామకృష్ణ, బోయపల్లి కిరణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# 19న స్పోర్ట్స్ స్కూల్ మండల స్థాయి ఎంపిక

## - ఆన్‌లైన్‌లో దరఖాస్తులు

కోదాడ, మేజర్‌న్యూస్ : 2025 -26వ సంవత్సరానికి గాను నాలుగో తరగతి ప్రవేశానికి విద్యార్థినీ విద్యార్థుల మండల స్థాయి ఎంపిక ఈనెల 19న గురువారం ఉదయం 10 గంటలకు స్థానిక బాలుర ఉన్నత పాఠశాల కోదాడలో నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి సలీం షరీఫ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలలలో 2025 -26 విద్యా సంవత్సరానికి గాను నాలుగోవ తరగతిలో ప్రవేశానికి అర్హులైన విద్యార్థిని విద్యార్థులు దరఖాస్తులు ఆన్‌లైన్‌లో చేసుకోవాలి అని తెలిపారు. మూడు అంచెల్లో ఎంపిక ప్రక్రియ ఉంటుందని అన్నారు. హకీంపేట్, కరీంనగర్, అదిలాబాదులో ఉన్న క్రీడా పాఠశాలలకు మూడు అంచెల్లో ఎంపిక విధానం జరుగుతుందని 19 జూన్ వరకు మండల స్థాయి ఎంపిక, మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థిని విద్యార్థులు జిల్లా స్థాయిలో 23 జూన్ నుండి 26 జూన్ వరకు అందులో ఎంపికైన విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో జూలై 1 నుండి జులై 5వరకు ఎంపిక జరుగుతుంది అని తెలిపారు. హకీంపేటలో బాలురులకు 20 సీట్లు, బాలికలకు 20 సీట్లు, కరీంనగర్‌లో బాలురులకు 20 సీట్లు, బాలికలకు 20 సీట్లు,అదేవిధంగా అదిలాబాదులో బాలురకు 20 సీట్లు, బాలికలకు 20 సీట్లు మొత్తం 120 సీట్లకు ఈ ఎంపిక జరుగుతుంది అన్నారు. 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్స్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 800 మీటర్ల రన్, 6ఐ10 మీటర్ల షటిల్ రన్, మెడిసిన్ బాల్ త్రో, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్, ఎత్తు, బరువు మొత్తం తొమ్మిది విభాగాల్లో 27 మార్కులకు గాను ఫిజికల్ పరీక్షలు నిర్వహిస్తారు అన్నారు. వయసు ధృవీకరణ పోస్టర్, బోన్ అబ్ నార్మలిటిస్‌లో మెడికల్ పరీక్షలు నిర్వహిస్తారు అని తెలిపారు. 1-09-2016 నుండి 30-8-2017 మధ్యన జన్మించి 8 నుండి 9 సంవత్సరాలు వయసు కలిగినవారు ఈ పోటీలకు అర్హులు అని, 7-6- 2025 నుండి ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలయ్యింది అని విద్యార్థిని, విద్యార్థులు తమ మొబైల్ నుండి కానీ, టీజీఎస్ఎస్ తెలంగాణ గవర్నమెంట్ ఇన్‌లో తమ వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. అదేవిధంగా ఈ ప్రవేశాలకు సంబంధించిన పూర్తి సమాచారం కొరకు ఒక ప్రత్యేక క్యూఆర్ కోడ్‌ను కూడా రూపొందించి విద్యార్థిని విద్యార్థులకు అందుబాటులో ఉందని, విద్యార్థులు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి అని అని సూచించారు. పాఠశాలల యాజమాన్యాలు, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా ఆయన కోరారు.

### రజక సంఘం ఆధ్వర్యంలో గౌరవ డాక్టరేట్ ఆలోచన ఫౌండేషన్ చైర్మన్

# మొలుగూరి నాగరాజుకి ఘన సన్మానం



చిలుకూరు, మేజర్‌న్యూస్ : చిలుకూరు మండలంలోని ఆచార్యుల గూడెం గ్రామ నివాసి డాక్టర్ మొలుగూరి నాగరాజుకి ఇటీవల కాలంలో అమెరికాకు చెందిన డే స్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ వారి నుండి గౌరవ డాక్టరేట్ పొందిన సందర్భంగా డాక్టర్ నాగరాజుకు నిన్న ఆచార్యులగూడెంలోని తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరవనిత చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద గ్రామ రజక సంఘం వారు ఘనంగా సన్మానం చేశారు ఈ సందర్భంగా గ్రామ నివాసి అయిన నల్లకుంట సిఐ పెద్దలు మొగిలిచర్ల రవి ఏవిఆర్, ఎంపిఎస్ స్కూల్ మాజీ కరస్పాండెంట్ దుస్సా సత్యనారాయణ, చింతారెడ్డి లక్ష్మారెడ్డి, కొనకంచి వీరయ్య, గ్రామ పెద్దలు నాగరాజును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చాకలి ఐలమ్మను స్మరించుకుంటూ నాగరాజు ఐలమ్మ విగ్రహానికి పూలమాలతో సత్కరించారు. అనంతరం రజక సంఘం వారు నాగరాజు బహూకరించిన చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటుకు వారు చేసిన కృషిని రాష్ట్రంలోనే ఐలమ్మ విగ్రహావిష్కరణ సభతో గ్రామ రజక సంఘానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చే విధంగా సభ కోసం వారు పోషించిన క్రియా శీలక పాత్ర గురించి నాగరాజును కొనియాడారు సన్మాన గ్రహీత మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా గ్రామ రజక సంఘం వారికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని గతంలో చెప్పిన విధంగా ఐలమ్మ ప్రతి వర్ధంతి జయంతికి స్వీట్స్ పులిహోరాలు అందిస్తానని రజక సంఘానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు ఈ కార్యక్ర మంలో పాల్గొన్న గ్రామ ప్రజలకు ప్రతి ఒక్కరికి గ్రామ రజక సంఘం వారు పేరుపేరునా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పాత కొండాపురంలో అంగరంగ వైభవంగా గంగమ్మ తల్లి జాతరలు చిలుకూరు మండలంలోని పాత కొండాపురంలో సోమవారం యాదవులు తమ కులదైవం అయినటు వంటి గంగమ్మ తల్లి జాతరలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు డప్పు వాయిద్యాలతో అమ్మవారికి బోనాలు గంపలతో నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. యాదవులు బంధుమిత్రులతో కలిసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో యాదవుల పెద్ద పల్లా రంగయ్య యాదవ్, భాష్యం కనకయ్య యాదవ్, భాష్యం సోమయ్య యాదవ్, పైడి నాగేశ్వరరావు యాదవ్, భాష్యం వీరబాబు యాదవ్, భాష్యం ఉదయ భాస్కర్ యాదవ్ భాష్యం ఉపేందర్ యాదవ్ చల్లా నవీన్ యాదవ్ భాష్యం మల్లయ్య యాదవ్ భాష్యం గోపి యాదవ్ పగిడి నాగేశ్వరరావు యాదవ్ పచ్చి పాల గురవయ్య యాదవ్ కీత నాగేశ్వరరావు యాదవ్ యాదాల వీరస్వామి యాదవ్, నాయకులు బుడిగం లింగయ్య, వేనేపల్లి వెంకటేశ్వర్లు, ఉపేందర్ పాల్గొన్నారు.

### మునుగోడు ఎమ్మెల్యే స్ఫూర్తితో

# వీరబ్రహ్మేంద్ర స్వామికి విరాళం అందజేసిన బాలేం లక్ష్మణ్ కురుమ



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు నియోజవర్గం ఘట్టుప్పల్ మండలం నామాపురం గ్రామంలో నూతనంగా నిర్మాణం చేస్తున్న మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయానికి గ్రామానికి చెందిన బాలెం లక్ష్మణ్ కురుమ మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్ఫూర్తితో సోమవారం ఆలయ కమిటీ సభ్యులకు రూ.21,116/- తన వంతుగా విరాళాన్ని అందజేశారు. దేవాలయం నిర్మాణానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళం అందజేసినందుకు ఆలయ కమిటీ సభ్యులు ఆయననీ శాలువాతో ఘనంగా సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని స్ఫూర్తిగా తీసుకొని ఆలయానికి విరాళం అందజేశానని ముందు ముందు ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరి చారి, బ్రహ్మయ్య చారి, వెంకటాచారి, తదితరులు పాల్గొన్నారు.

# పర్మిషన్ లేని పాఠశాలను సీజ్ చేయాలి

### ఎస్ఎఫ్ఐ డిమాండ్




మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మండల విద్యా శాఖ అధికారి ఎంఈఓ బాలు నాయక్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు కుర్ర సైదా నాయక్ మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో మండల పరిధిలో పుట్టగొడుగులెక్క పర్మిషన్ లేని పాఠశాలలు ప్రారంభించి విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి వేలాది రూపాయలు ఫీజుల పేరుతో తల్లిదండ్రుల రక్తాన్ని తాగుతున్న పట్టించుకోని విద్యాశాఖ అధికారులు తక్షణమే పర్మిషన్ లేని పాఠశాలపై చర్యలు తీసుకొని యజమాన్యం పై క్రిమినల్ కేసులు పెట్టాలని కోరారు అదేవిధంగా పట్టణంలో ఉన్న ప్రైవేట్ పాఠశాలల యజమాన్యం తమ ఇష్టానుసారంగా టెక్నో ఐఐటి ఆకర్షణీయమైన పదాల పేర్లతో వేలాది రూపాయలతో పుస్తకాలను అంగట్లో సరుకు లెక్క అనుకుంటున్నా పట్టించుకోని విద్యా అధికారులు అదేవిధంగా స్కూల్ యూనిఫామ్ స్కూల్లోనే అమ్ముతున్న విద్యాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోపోవడం సిగ్గుచేటు అన్నారు కావున తక్షణమే విద్యార్థుల తల్లిదండ్రుల నుండి పుస్తకాలు స్కూల్ యూనిఫామ్ పేర్లతో వేలాది రూపాయలు వసూలు చేస్తున్న పాఠశాల పై చర్యలు తీసుకోవాలని కోరారు లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు జగన్ నాయక్ వేములపల్లి మండల కార్యదర్శి సంపత్ రాగ్య కిరణ్ వెంకటేష్ రఘు మనీ తదితరులు పాల్గొన్నారు.

# సేవ సౌరబాలు

**భువనగిరి జిల్లా బ్యూరో**



వాసవి క్లబ్ యాదాద్రి భువనగిరి వారి ఆధ్వర్యంలో స్థానిక అయ్యప్ప స్వామి శబరి నగర్ ఆలయంలో ప్రధాన పూజారి శ్రీ నరేంద్ర శర్మ పూజారి తివారి అతిథులకు ఆశీర్వచనము జరిపినారు. డాన్ టు డస్క్ ప్రోగ్రాంలో భాగంగా" సేవ సౌరబాలు " వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆదేశానుసారంగా క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్‌లో భాగంగా 1 గరుకు స్థంభం ప్రతిష్టాపన 2 వెల్కమ్ బోర్డు 3 నిప్పిడ్ కిట్ 4 గొడుగు (చెప్పులు కుట్టే వారికి) 5 రైతుకు (పాల కాన్) 6. మూడు కే సి జి యఫ్ ( 3 మూడు ఐకాన్ టికెట్స్) ప్రోగ్రామ్స్ జరిగినవి. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వాసవియఎన్ గోల్డెన్ స్టార్ కేసిజిఎఫ్ గార్లపాటి సంతోష్ కుమార్ గౌరవ అతిథిగా వాసవియఎన్ గోల్డెన్ స్టార్ మిరియాల వెంకటేశ్వర్ల మరియు గౌరవ అతిథిగా వాసవియఎన్ కేసిజిఎఫ్ పసుమర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు. క్లబ్ అధ్యక్షుడు జీడిగం లక్ష్మయ్య సెక్రెటరీ సుగ్గుల చంద్రశేఖర్ ట్రెజరర్ కొడితాల కరుణాసాగర్, వాసవియన్ మంచాల ప్రభాకర్ ఐపిసి, వియన్ తాటిపల్లి రవీందర్, ఆర్‌సి వాసవియన్ పోకల సోమన్న జోన్ చైర్మన్ గార్లపాటి నాగరాజు ఆర్‌సి చేన్నసాయి కుమార్, క్లబ్ సభ్యులు వైస్ ప్రెసిడెంట్ పద్మాల ప్రభాకర్, సోమ బనారస్, బల్లి సోమశేఖర్, బుస రమేష్, అవార్ నాగేందర్, నాగిళ్ల సంతోష్, పబ్బ వెంకట రామకృష్ణ, సోమ కృష్ణమూర్తి, చంద్రాల సత్యనారాయణ, సముద్రాల సాయి వివేక్, ఆలయ ఆర్గనైజింగ్ సెక్రటరీ గోశాల ఇన్చార్జి చీకటిమల్ల రాములు గురు స్వామి సభ్యులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతము చేసినందుకు ధన్యవాదములు తెలిపారు.

# నిరంతరం ప్రజా సేవకై పరితపించిన ప్రజల మనిషి పాలకి అర్జున్

- అర్జున్ విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ రెడ్డి
- జిపి భవనాన్ని ప్రారంభించి భూ భారతి సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ మండలంలోని దొరకుంట గ్రామానికి చెందిన పాలక్ అర్జున్ స్వార్ధ ప్రజాసేవకుడని నిత్యం ప్రజల సమస్యల పరిష్కారం కోసం పరితపించారని అలాంటి ప్రజల మనిషి నేడు మన మధ్య లేకపోవడం బాధాకరమని ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ రెడ్డి అన్నారు. దొరకుంట గ్రామంలో ఏర్పాటు చేసిన పాలకి అర్జున్ విగ్రహాన్ని సోమవారం ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ 40 సంవత్సరాల పైగా నిస్వార్ధంగా కాంగ్రెస్ పార్టీకి సేవలందించారని, అదేవిధంగా గ్రామ అభివృద్ధికి నిరంతర కృషి చేశారని కొనియాడారు. పాలకే అర్జున్ ను ఆదర్శంగా తీసుకొని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజాసేవలో ఉండాలని ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయాలని సూచించారు. మంత్రి ఉత్తం, ఎమ్మెల్యేగా నేను పాలకి అర్జున్ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో తనతో పాలకి అర్జున్, వంకాయలపాటి నరసయ్య నాడు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చేసిన కృషిని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వరప్రసాద్ రెడ్డితో పాటు పలువురు నాయకులు, పాలకఅర్జున్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

**పల్లె దవాఖానాను తనిఖీ చేసిన ఎమ్మెల్యే**

దొరకొండ గ్రామంలో ఉన్న పల్లె దవఖానాలను ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తనిఖీ చేశారు. అక్కడ వైద్యం కోసం వచ్చిన పలువురు రోగులను, ప్రజలను పల్లె దొంగ అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. వజ్రానికి వచ్చే ప్రజలకు సరైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు.

**గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**

కోదాడ మండలంలోని చిమిర్యాల గ్రామంలో 20 లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో పక్కా భవనాలు లేని గ్రామ పంచాయతీ భవనాలు అన్నిటిని నూతనంగా నిర్మిస్తున్నట్లు తెలిపారు. గ్రామపంచాయతీ భవనానికి ఏసిన రంగును మార్చాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ఆర్డీవో సూర్యనారాయణ, ఎంపీడీవో రామచంద్ర రావు, తమన్న శాఖాధికారులు గ్రామస్తులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

**భూ భారతి సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి పై గ్రామాల్లో జరుగుతున్న రెవెన్యూ సదస్సులో భాగంగా జరిగిన భూభారతి సదస్సులో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పాల్గొన్నారు. ప్రభుత్వం ఏ ఉద్దేశంతో భూభారతిని కొత్తగా తీసుకొచ్చిందో ఆమె ప్రజలకు వివరించారు. భూ భారతి వల్ల రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ తాసిల్దార్, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు. పాలకి అర్జున్ విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, పక్కన జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు భూభారతి సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, మిర్యాలలో గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, చించారు. మంత్రి ఉత్తం, ఎమ్మెల్యేగా నేను పాలకి అర్జున్ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో తనతో పాలకి అర్జున్, వంకాయలపాటి నరసయ్య నాడు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చేసిన కృషిని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వరప్రసాద్ రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, పాలకఅర్జున్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

**పల్లె దవాఖానాను తనిఖీ చేసిన ఎమ్మెల్యే**

దొరకొండ గ్రామంలో ఉన్న పల్లె దవఖానాలను ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తనిఖీ చేశారు. అక్కడ వైద్యం కోసం వచ్చిన పలు

# మండలంలో ముమ్మరంగా ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపనలు

- పలు గ్రామాలలో పాల్గొన్న అధికార్లు ప్రజా ప్రతినిధులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని మునుగోడు పట్టణ కేంద్రం ఉకోండి, ఇప్పర్తి గ్రామ పంచాయతీలలో సోమవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశానుసారం గూడు లేని నిరుపేదలకు మంజూరు అయిన ఇందిరమ్మ లబ్దిదారుల ఇండ్లకు మండల తహసిల్దార్ నేలపట్ల నరేష్, మునుగోడు ఇన్చార్జ్ ఎంపీడీవో మేకల విజయభాస్కర్‌లు పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన నిర్దేశత గడువు లోపల మంజూరు అయిన ఇందిరమ్మ ఇళ్లుకు ప్రారంభించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓబిసి జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి బూడిద లింగయ్య యాదవ్ ,మాజీ ఎంపీపీ మేడి నాగలక్ష్మి యాదగిరి, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి అన్వర్, మాజీ ఎంపీటీసీ సభ్యులు పందుల భాస్కర్,హౌసింగ్ ఏ.ఈ అనిల్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు లింగస్వామి,గీత, మాజీ సర్పంచ్ నడుంపల్లి యాదగిరి,మాజీ సర్పంచ్ నీమ్మల స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాధగోని రుషి గౌడ్,భీమగోని స్వామి, మాధగోని దేవలోకం, బోయపల్లి శంకర్, బోయపల్లి వెంకన్న,బోయపల్లి సత్తయ్య, బొడ్డుపల్లి సత్తయ్య, ఎల్లయ్య, శ్రీను, లోకన బోయిన వెంకన్న,వార్డు సభ్యులు దొడ్డి రామకృష్ణ, మేడి మాధురి యాదగిరి, గ్రామపంచాయతీ సిబ్బంది బోయపల్లి శ్రీశైలం, దొడ్డి ప్రవీణ్, ఫీల్డ్ అసిస్టెంట్ సోమగోని రమేష్, బొజ్జ మల్లయ్య, చీమల రాజు యాదవ్, ఆవుల శ్రీనివాస్ యాదవ్, గాదే పరశురాములు, ఆవుల సంపత్, గ్రామపం చాయతీ కరోబార్ ఎర్రగోని లింగయ్య యాదవ్, బూడిద నరసింహ, మేకల శ్రీని వాస్, మద్దిచంద్రారెడ్డి, నారగోని నరసింహ, మేకల శేఖర్, వర్జాల పరమేశ, ఆడేపు శివ, రేవెల్లె అశోక్, బోసి వెంకన్న, రేవెల్లి ముత్తమ్మ, బోసి భవాని గ్రామపంచాయతీ సిబ్బంది బొజ్జ బిక్షమయ్య, పుల్కారం సైదులు పాల్గొన్నారు.

# బీసీ యువత బీసీ సమాజాన్ని చైతన్యవంతం చేయాలి

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః బీసీ యువత బీసీ సమాజాన్ని చైతన్యవంతం చేయడంలో ప్రముఖ పాత్ర పోషించాలని జాతీయ బీసీ సంక్షేంమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాళ శ్రీనివాసరావు అన్నారు. సోమవారం స్థానిక బీసీ భవన్‌లో బీసీ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మండలంలోని లక్కవరం గ్రామ అధ్యక్షులుగా ఓరుగంటి మధు, హుజూర్‌నగర్ 3వ వార్డు యూత్ అధ్యక్షుడిగా గంజి శివ, ప్రధాన కార్యదర్శిగా కొట్టు శేఖర్, 10వ వార్డు యూత్ అధ్యక్షులుగా చిలకరాజు సైదులును నియమిస్తూ ఆయన నియామక పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా ప్రాతిపదికన బీసీలకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో బొడ్డు గోవిందరావు, గడ్డం అంజియాదవ్, గూడెపు దీపా, చేపూరి నర్సింహాచారి, చీకూరి లీలావతి, కోలపాటి వెంకటేశ్వర్లు, కొత్తూరి బ్రహ్మాచారి, వట్టికూటి శ్రీనివాస్‌గౌడ్, వేముల అఖిల్, అనీఫ్, ఇందిరమ్మ, కర్నె కృష్ణ, సైదయ్య పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్‌ను ఆపాలి



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్‌ణ ఆపివేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు కోరారు. సోమవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఈ నెల 17వ తేదీన హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద జరిగే మహాధర్నా గోడపత్రికను ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తమ ఇష్టాను సారంగా వ్యవహరిస్తుందని ఆయన ఆరోపించారు. మావోస్టులతో శాంతి చర్చలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. కగార్ నిర్వహించే ప్రాంతంలో ఖనిజ సంపద ఉన్న నేపథ్యంలో ఆ ప్రాంతాన్ని కార్పోరేట్లకు అప్పగించే ప్రయత్నం చేస్తుందని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తుందని ఆయన ఆరోపించారు. అనేక కార్మిక చట్టాలను రద్దు చేసిందని ఆయన ఆరోపించారు.దేశంలో శాంతిని నెలకొల్పే విధంగా మావోయిస్టులతో చర్చలు జరపాలని ఆయన కోరారు.మహాధర్నాకు పెద్ద ఎత్తున సిపిఐ కార్యకర్తలు,నాయకులు తరలి రావాలని కోరారు.కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, రమేష్, కృష్ణ, మామిడి వెంకయ్య, జక్కుల రమణ పాల్గొన్నారు.

# టోల్‌గేట్ యజమాన్యం సానుకూల ధోరణి అవలంభించాలి



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః మండల పరిధిలోని చిల్లేపల్లి టోల్‌గేట్ యజమాన్యం సానుకూల ధోరణితో ఆలోచించి ప్రజలకు అనుకూలమైన నిర్ణయాలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ధూళిపాళ ధనుంజయనాయుడు, బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్, చిలకరాజు శ్రీనులు అన్నారు. సోమవారం వారు చిల్లేపల్లి టోల్‌గేట్ వద్ద 20 కిలోమీటర్ల పరిధిలోని వాహనదారులకు టోల్‌గేట్ ఛార్జీలు మినహాయించాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.కార్యక్రమంలో జీలకర్ర రామస్వామి, కొమరాజు వెంకట్, అరుణ్‌కుమార్, వడ్లమూడి ఉపేందర్,యడవల్లి నర్సిరెడ్డి, పోరెడ్డి బుచ్చిరెడ్డి, పరిక భరత్,వివేక్, సంతోష్, చందమళ్ల నవీన్‌కుమార్, హుస్సేన్,అక్బర్ పాల్గొన్నారు.

# జియంపియస్ నూతన కమిటీ ఎన్నిక



బొమ్మలరామారం,మేజర్‌న్యూస్ : గొర్రెల మేకల పెంపకందారుల సంఘం నూతన కమిటీ ఎన్నిక సోమవారం మండల కేంద్రంలో ముదిరాజ్ భవనంలో నిర్వహించారు. జియంపియస్ మండల అధ్యక్షునిగా బుడమ శ్రీశైలం, ఉపాధ్యక్షునిగా మోటె రమేష్‌ను ఎన్నికోవడం జరిగిందని తెలిపారు. ఈ సంధర్భంగా జిల్లా కార్యదర్శి మద్దెలపురం రాజు కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం ఈ సంధర్భంగా మాట్లాడుతూ గొర్రెల మేకల పెంపకందార్ల సమస్యలకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

# ఐలయ్య పై లేనిపోని విమర్శలు చేస్తే సహించేది లేదు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజా సంక్షేమ కార్యక్ర మాలను చూసి ఓర్వలేక టిఆర్ఎస్ నాయకులు లేనిపోని విమర్శలు చేస్తున్నారని ఇకముందు వారు అలా ఇష్టం వచ్చినట్లు తమ నాయకుడి పై విమర్శలు చేస్తే సహించేది లేదని మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, యాదగిరి గుట్ట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కానుగు బాలరాజు గౌడ్, మాజీ ఉపసర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుండ్లపల్లి భరత్ గౌడ్ అన్నారు. సోమవారం వీరు యాదగిరిగుట్టలో విలేకరుల సమా వేశంలో మాట్లాడారు. బీర్ల ఐలయ్య బీసీ బిడ్డగా ఆలేరు నియోజకవర్గం ప్రజలకు చేస్తున్న సేవను చూసి టిఆర్ఎస్ నాయకులు ఓర్చుకోలే పోతున్నారని అన్నారు. ఆయన మొదటి నుండి అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మెప్పు పొందారని అన్నారు. అందుకే బీర్ల ఐలయ్యను 50 వేల మెజార్టీతో ఆలేరు నియోజకవర్గం ప్రజలు గెలిపించారని అన్నారు. కానీ దీనిని చూసి బిఆర్ఎస్ నాయకులు ముఖ్యంగా గొంగిడి మహేందర్‌రెడ్డి గొంగిడి సునీత రెడ్డి ఓర్వ లేక ఇష్టం వచ్చినట్లుగా విమర్శిస్తున్నారని అన్నారు. హైదరాబాదులో బీర్ల ఐలయ్య నివాసంలో గంధ మల్ల రవి అనే పనిమనిషి చనిపోతే తీసుకోవచ్చారని బిఆర్ఎస్ నాయకులు ఆరోపించ డం సరి అయింది కాదని ఇందులో వాస్తవం లేదని అన్నారు. ఆత్మహత్య చేసుకున్న రవి భార్య, ఆయన తల్లి కుటుంబ సభ్యులు వాస్తవాలు చెబుతున్న వారి చెవికి ఎక్కడం లేదా అని అన్నారు. గొంగిడి మహేందర్ రెడ్డి కుల రాజకీయాలు నీచ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఇక ముందు ఇలా విమర్శలు చేస్తే సహించేది లేదని వారికి తగిన విధంగా బుద్ధి చెబుతామని అన్నారు. మెడికల్ కళాశాల అంశం మల్లాపురానికి సంబంధిం చింది కాదని మొత్తం యాదగిరిగుట్ట యాదాద్రి జిల్లాకు సంబంధించిం దని అన్నారు. వాస్తవానికి మెడికల్ కళాశాల యాదగిరిగుట్ట పరిధిలోని వస్తుందని టెంపుల్ సిటీ పరిధిలో 20 ఎకరాలు కేటాయించామని అన్నారు. గతంలో టిఆర్ఎస్ హయంలో కేవలం జీవోలు మాత్రమే ఇచ్చారని ఎలాంటి అభివృద్ధి చేయలేదని అన్నారు. తాము నూటికి నూరుపాళ్ళు అభివృద్ధి చేసి చూపిస్తున్నామని తమ నాయకుడు బీర్ల ఐలయ్య పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేయిస్తున్నారని అన్నారు. ఇది చూసి ఓర్వలేక తమ ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని అన్నారు. ఆలేరు నియోజక వర్గంలో 120 చెరువులు నింపిన ఘనత ఐలయ్యకే దక్కుతుందని అన్నారు. టిఆర్ఎస్, బిజెపి నాయకులు ఏమీ తెలియ కుండా కనీస పరిజ్ఞానం లేకుండా విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఇకనైనా వారు తమ లేనిపోని అర్థం లేని విమర్శలను మానుకోవాలని లేకపోతే ప్రజల సమక్షంలో వారికి తగిన బుద్ధి చెబుతామని అన్నారు. టిఆర్ఎస్ హయాంలో మల్లాపురంలో మెడికల్ కళాశాలకు అసలు ల్యాండ్ మార్కింగ్ చేయలేదని అన్నారు. ఎందుకు ల్యాండ్ మార్కింగ్ చేయలేదో వారు చెప్పాలని డిమాండ్ చేశారు. కర్రె వెంకటయ్య దొంగ దీక్షలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో టిఆర్ఎస్ నాయకులు కమిషన్ల కోసం కక్కుర్తి పడ్డారని అందుకే అభివృద్ధి పనులు ముందుకు సాగలేదని కాంట్రాక్టర్లు ముందుకు రాలేదని వారు విమర్శించారు. దాతర్ పల్లి వద్ద బీర్ల ఐలయ్యకు 100 ఎకరాలు ఉందని బిఆర్ఎస్ నాయకులు ఆరోపించడం సరి అయింది కాదని అక్కడ బీర్ల ఐలయ్యకు 100 గుంటలు కూడా లేదని అన్నారు. దమ్ముంటే టిఆర్ఎస్ నాయకులు ఈ విషయాన్ని నిరూపించాలని సవాల్ విసిరారు. బీసీల మధ్య, కులాల మధ్య చిచ్చులు పెట్టడం బిఆర్ఎస్ నాయకులకు అలవాటుగా మారిందని ఇకముందు వారి ఆటలు చెల్లవని అన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బంధారపు బిక్షపతి, ఎరుకల హేమేంధర్ గౌడ్, కల్లేపల్లి శ్రీశైలం, సుడుగు శ్రీనివాస్ రెడ్డి, గుండు నరసింహ గౌడ్, ములుగు నరసింహ, సయ్యద్ సలాం, పి.శ్రీధర్ గౌడ్, గుడ్ల నరేష్ కుమార్, బూడిద మధు, మిట్ట చందర్, కౌకుంట్ల బాల్రెడ్డి, గుండ్లపల్లి శ్రీరాం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల శ్రేయస్సు ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

## ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : రైతుల శ్రేయస్సు ధ్యేయంగా రైతుల కోసం నిరంతరం పనిచేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ బీర్ల ఐలయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికి ట్రాక్టర్ పై రైతులతో రైతు వేద వద్దకు వెళ్లారు. సోమవారం యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో రైతు వేదిక నుండి రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు రైతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు తో పాటు వ్యవసాయ శాఖ అధికారులు స్థానిక అధికారులతో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు రైతు భరోసాను అందించడమే కాకుండా అన్ని విధాలుగా అండగా ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం గా పని చేస్తుందని రైతులకు ప్రతిరోజు పండగల ఉండే విధంగా ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. రైతులను ఆదుకుంటున్న ఏకైక ప్రభుత్వం రైతులను ప్రోత్సహిస్తున్న ఒకే ఒక ప్రభుత్వం కాంగ్రెస్ అని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతులు అనేక విధాలుగా ఇబ్బందులు పడ్డారని అన్నారు. గత ప్రభుత్వం రైతు వ్యతిరేక కార్యక్రమాలతో రైతులను అనేక రకాలుగా ఇబ్బంది పాలు చేసిందని అన్నారు. సన్న బియ్యం పండించే రైతులకు 500 బోనస్ తో పాటు సన్న వడ్లను కొంటామని హామీ ఇచ్చిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. అదేవిధంగా తెల్ల రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం అందిస్తున్న ప్రభుత్వం అని అన్నారు. అన్ని విధాలుగా రైతులను ఆదుకుంటూ రైతు ప్రభుత్వంగా రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రభుత్వం తమదని అన్నారు. రైతుల అండదండలు లేకుండా ఏ ప్రభుత్వం మనుగడ సాగించలేదని రైతుల కోసం తాము ఎంతటి ఇబ్బందులు ఎదురైనా వారి సంక్షేమానికి నిరంతరం కట్టుబడి ఉంటామని అన్నారు. నిజమైన రైతు ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కానుగు బాలరాజు గౌడ్, మదర్ డైరీ డైరెక్టర్ కల్లేపల్లి శ్రీశైలం, గుండ్లపల్లి భరత్ గౌడ్, బంధారపు బిక్షపతి, హేమేంధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమ ప్రభుత్వం

## ఎమ్మెల్యే మందుల సామేల్



మోత్కూర్, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం పేద, మధ్యతరగతి సంక్షేమ ప్రభుత్వమని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. సోమవారం మోత్కూర్ మున్సిపల్ పరిధిలోని 2,6,8,11,12 వార్డులలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాటుపడుతున్నారని అన్నారు. నిరుపేదలకు ఇంటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకమును ప్రవేశపెట్టారని వివరించారు. సాయంత్రం మండలంలోని పాటమట్ల గ్రామంలోని రైతు వేదికలో రైతు నేస్తంను పురస్కరించుకొని ముఖ్యమంత్రితో జరిగే వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.సతీష్ కుమార్, మేనేజర్ ప్రభాకర్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ శ్రవణ్ కుమార్, శానిటేషన్ ఇన్స్‌పెక్టర్ వీరస్వామితో పాటు కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు, అధికారులు పాల్గొన్నారు.

# కాకతీయ స్కూల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం

భువనగిరి జిల్లా బ్యూరో



భువనగిరి పట్టణంలోని స్థానిక తాతనగర్‌లో ఏర్పాటు చేసిన కాకతీయ స్కూల్‌ను భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలి అని తెలిపారు. సామాన్య ప్రజలుకు తక్కువ పీజులు తీసికువాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ గ్రూప్ డైరెక్టర్ సీతారాం రెడ్డి, గ్రంధాలయం చైర్మన్ అవైస్ చిస్తీ రాజేశ్వర్, వెంకట్ రెడ్డి, నరేంద్ర, బాలరాజ్, సంతోషి, శ్రీనివాస్, శర్మ, శేషికాంత్ రెడ్డి, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, బర్రె జహంగీర్, గ్యాస్ చిన్న గుర్రాల శ్రీనివాస్, అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

భువనగిరి జిల్లా బ్యూరో



ఉదయం 10:30లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి సువర్ణభరిత వజ్రాభరణాలతో, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామివారి కళ్యాణమహోత్సవాన్ని తిలకిస్తూ దివ్యానుభూతిని పొందారు.